# నదీ వ్యవస్థ

**ప్రాచీన కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు మానవ నాగరికతలన్నీ నదుల మీద ఆధారపడినవే. వ్యవసాయం, నౌకాయానం, విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామికాభివృద్ధి, తాగునీటి అవసరాలకు నదులు చాలా కీలకం.**

సాధారణంగా నదులకు సంబంధించి కింది అంశాల మీద ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

- నదుల ఆవిర్భావ ప్రాంతాలు
- నదీ సంగమ స్థానాలు
- నదీ ముఖ ద్వారాలు
- నదులకు ఉన్న వివిధ పేర్లు
- ప్రధాన నదులు – ఉపనదులు
- నదుల మీద ఏర్పడిన ప్రముఖ జలపాతాలు
- నదులపై నిర్మించిన ప్రధాన ఆనకట్టలు
- నదీ తీరాలలోని ప్రధాన పట్టణాలు, నగరాలు

## సరళిలో మార్పు

వివిధ పోటీ పరీక్షలలో నదులకు సంబంధించి అడిగే ప్రశ్నల సరళిలోను వస్తున్న మార్పును స్పష్టంగా గమనించాలి. ముఖ్యంగా ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల వార్తల్లో ఉన్న లేదా వివాదాస్పదమైన నదుల గురించి ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. కేవలం సమాచార ఆధారిత ప్రశ్నలే కాకుండా క్రమంగా అట్లాస్‌లో మ్యాప్ రీడింగ్ ఆధారిత ప్రశ్నలు కూడా అడుగుతున్నారు. సాధారణంగా విద్యార్థులు నది పేరు, దేశం పేరు లేదా రాష్ట్రం పేరు వరకు గుర్తుంచుకుంటారు. ప్రస్తుత పరీక్షల ట్రెండ్(ధోరణి)ను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఈ రకమైన ప్రిపరేషన్ నుంచి దూరంగా ఉండాలి.

## అట్లాస్ ఆధారంగా

అట్లాస్ ఆధారంగా భారతదేశం, ప్రపంచ పటంలోని ముఖ్య నదులను గుర్తించాలి. ఈ సందర్భంగా ఒక నది ఎన్ని రాష్ట్రాలు లేదా దేశాల ద్వారా ప్రవహిస్తుందనే విషయాన్ని గమనించాలి. అంతేకాకుండా ఏయే రాష్ట్రాలు లేదా దేశాల మధ్య సరిహద్దుగా ప్రవహిస్తుందో కూడా గుర్తించాలి. దాని మీద ఏదైనా ఆనకట్ట ఉంటే ప్రత్యేకంగా దృష్టి సారించాలి. నదీ సంగమాల వద్ద, ముఖ ద్వారాల వద్ద లేదా సరిహద్దులుగా ఉన్న నగరాలు, పట్టణాలను జాగ్రత్తగా పరిశీలించాలి. వార్తల్లో ఉన్న వివాదాస్పద నదులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించాలి.

ఉదాహరణకు బాగ్లీహార్ ఆనకట్ట పాకిస్థాన్-భారత్‌ల మధ్య వివాదాస్పద అంశంగా పరిణమించింది. ఈ అంశానికి సంబంధించి .. బాగ్లీహార్ ఆనకట్ట ఏ రాష్ట్రంలో ఉంది? ఏ నదిపై నిర్మిస్తున్నారు? వంటి ప్రాథమిక అంశాలకే పరిమితం కాకుండా లోతుగా అధ్యయనం చేయాలి. చీనాబ్ నది ఒడ్డున ఉన్న ప్రధాన పట్టణాలు ఏవి? చీనాబ్ నది ఏవైనా రాష్ట్రాల మధ్య సరిహద్దుగా ప్రవహిస్తుందా? అనే కోణంలో విద్యార్థులు ప్రిపరేషన్‌ను కొనసాగించాలి. ఈ అంశానికి సంబంధించి ప్రశ్నలు కింది విధంగా ఉండొచ్చు.

**1.చీనాబ్ నది ఏ రాష్ట్రాలకు సరిహద్దుగా ప్రవహిస్తుంది?**

ఎ) పంజాబ్-హిమాచల్‌ప్రదేశ్
బి) హిమాచల్‌ప్రదేశ్– జమ్ము కాశ్మీర్
సి) జమ్ము– కాశ్మీర్ – పంజాబ్
డి) పైవేవీ కాదు

**2.జమ్ము కాశ్మీర్ – హిమాచల్‌ప్రదేశ్‌ల మధ్య సరిహద్దుగా ప్రవహిస్తున్న నది?**

ఎ) చీనాబ్ బి) రావి సి) సట్లేజ్ డి) సింధు

**3.జమ్ము నుంచి వైష్ణోదేవి దర్శనార్థం బయలుదేరిన యాత్రికులు ఏ నదిని దాటుతారు?**

ఎ) చీనాబ్ బి) రావి సి) సట్లేజ్ డి) సింధు

**4.కింద సూచించిన ఏ నదులు భారత్-పాకిస్థాన్‌ల మధ్య అంతర్జాతీయ సరిహద్దుగా ప్రవహిస్తున్నాయి?**

**1) సింధు** **2) జీలమ్** **3) రావి**
**4) సట్లేజ్** **5) చీనాబ్**

ఎ) 1, 2 బి) 2, 3
సి) 3, 4, 5 డి) 2, 3, 4

**జవాబులు:** 1) డి, 2) బి, 3) ఎ, 4) డి

## సమగ్ర అధ్యయనం..

ఇటీవల కాలంలో ఎగ్జామినర్‌లు గైడ్ ఆధారిత ప్రిపరేషన్‌కు చెక్ పెట్టడానికి వినూత్న రీతుల్లో ప్రశ్నలు అడుగుతున్నారు. ఒక అంశం గురించి సమగ్రంగా అధ్యయనం చేసే అభ్యర్థులకు లాభం చేకూరాలన్నదే ఎగ్జామినర్ల ఉద్దేశంగా కనిపిస్తోంది. భారతదేశంలో అతిపెద్ద నది గంగా. సాధారణంగా విద్యార్థులు గంగానది జన్మస్థానం, దాని ప్రధాన ఉపనదులు, నది పొడవు వంటి ప్రాథమిక సమాచారానికి తమ ప్రిపరేషన్‌ను పరిమితం చేస్తుంటారు. గంగానదికి సంబంధించి ప్రశ్నలు వివిధ కోణాల్లో కింది విధంగా ఉండొచ్చు.

**1.కింద సూచించిన ఏ ప్రదేశం వరకు గంగానదిని భగీరథిగా పిలుస్తారు?**

ఎ) హరిద్వార్ బి) దేవప్రయాగ్

సి) రుద్రప్రయాగ్ డి) గంగోత్రి

- పై ప్రశ్నను జాగ్రత్తగా పరిశీలిస్తే.. అలక్‌నంద, భగీరథి నదులు దేవప్రయాగ్ వద్ద సంగమిస్తాయి. దేవప్రయాగ్ తర్వాతదీన్ని గంగా నదిగా పిలుస్తారన్న సమాచారం ఆధారంగా ప్రశ్న రూపొందించారని విశదమవుతుంది.

**2.సరైన జంటను గుర్తించండి.**

1) లక్నో-గోమతి 2) అయోధ్య-సరయు
3) మధుర-యమున
ఎ) 1 మాత్రమే బి) 1, 2
సి) 2 మాత్రమే డి) పైవన్నీ

**3.నేపాల్ హిమాలయాలలో ఆవిర్భవించని నదిని గుర్తించండి?**

ఎ) కర్నాలి బి) గండక్ సి) తీస్త డి) గాగ్ర

- పైన సూచించిన నదులన్నీ గంగానదికి ఎడమ వైపు ఉపనదులు. అయితే వీటిలో తీస్తా నది మాత్రం సిక్కిం హిమాలయాలలో ఆవిర్భవిస్తుంది.

**4.కింద సూచించిన వాటిలో ఏ నదులు గంగానదికి కుడివైపు ఉపనదులుగా ఏర్పడ్డాయి?**

**1) చంబల్ 2) కేన్**
**3) సోన్ 4) లోహిత్**
ఎ) 1 మాత్రమే బి) 1, 2
సి) 1, 2, 3 డి) పైవన్నీ

- చంబల్, కేన్, సోన్, బేత్వా నదులు ద్వీపకల్ప భారతదేశానికి చెందిన మధ్య మెట్టభూములు(సెంట్రల్ డ్రైల్యాండ్స్)లో ఆవిర్భవించి ఉత్తరంగా ప్రవహించి గంగానదిని కలుస్తాయి. లోహిత్ నది గంగానది వ్యవస్థలో భాగం కాదు. ఇది బ్రహ్మపుత్ర నది ఉపనది.

**జవాబులు:** 1) బి 2) డి 3) సి 4) సి

## ఆంధ్రప్రదేశ్-నదులు

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన నదుల గురించి కూడా ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. కాబట్టి అట్లాస్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ పటంలో ప్రధాన నదులను గుర్తించి అధ్యయనం చేయడం లాభిస్తుంది.

**1.ఛత్తీగఢ్‌లో ఆవిర్భవించి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించే నది?**

ఎ) వంశధార బి) శబరి
సి) ప్రాణహిత డి)పెన్‌గంగ

**జవాబు:** బి

వంశధార ఒరిస్సాలోని తూర్పు కనుమల్లో ఆవిర్భవించి ఉత్తర కోస్తా ఆంధ్రలోకి ప్రవహిస్తోంది. ప్రాణహిత, పెన్‌గంగ నదులు మహారాష్ట్ర కొండలలో ఆవిర్భవిస్తున్నాయి. ప్రాణహిత మహారాష్ట్ర-ఆంధ్రప్రదేశ్‌లకు సరిహద్దుగా ప్రవహిస్తూ ఆదిలాబాద్‌లోని చెన్నూరు వద్ద గోదావరి నదిలో కలుస్తుంది. శబరి నది ఛత్తీస్‌గఢ్ కొండలలో ఆవిర్భవించి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించి ఖమ్మం జిల్లాలోని కూనవరం వద్ద గోదావరి నదితో సంగమిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన నదుల ఒడ్డున ఉన్న ప్రధాన పుణ్యక్షేత్రాల సమాచారం తెలుసుకోవడం మంచిది. కొన్ని ముఖ్య పుణ్యక్షేత్రాలు ప్రధాన నది కాకుండా దాని ఉపనది ఒడ్డున ఉన్నాయి. కాబట్టి ప్రిపరేషన్ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఉదాహరణకు కింది ప్రశ్నలు గమనించండి.

**1.ఆలంపూర్ శక్తిపీఠ క్షేత్రం ఏ నది ఒడ్డున ఉంది?**

ఎ) కృష్ణా బి) గోదావరి
సి) తుంగభద్ర డి) దిండి నది

**2.కింద సూచించిన ఏ పుణ్యక్షేత్రం గోదావరి నది ఒడ్డున లేదు?**

ఎ) ధర్మపురి బి) కాళేశ్వరం
సి) బాసర డి) సంగమేశ్వరం

**జవాబులు:** 1) సి 2) డి

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన నదులైన గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి నదుల అధ్యాయనంపైనే అభ్యర్థులు ఎక్కువ దృష్టిని కేంద్రీకరిస్తుంటారు. కానీ ఇటీవలి కాలంలో జలయజ్ఞంలో భాగంగా నిర్మాణంలో ఉన్న సేద్యపు నీటి ప్రాజెక్టులకు సంబంధించి.. చిన్న, మధ్య తరహా నదుల సమాచారాన్ని కూడా జాగ్రత్తగా అధ్యయనం చేయాలి. ఉదాహరణకు కింది ప్రశ్నలను గమనించండి.

**1.గుండ్లకమ్మ నది కింద సూచించిన ఏ ప్రధాన నదుల మధ్య ప్రవహిస్తోంది?**

ఎ) నాగావళి-గోదావరి బి) గోదావరి-కృష్ణా
సి) కృష్ణా-పెన్నా డి) కృష్ణా-తుంగభద్ర

**2.ఎర్ర కాలువ ప్రాజెక్టు ఏ జిల్లాకు లబ్ధి చేకూరుస్తుంది?**

ఎ) పశ్చిమ గోదావరి బి) తూర్పు గోదావరి
సి) కృష్ణా డి) ఖమ్మం

**3.పెదవాగు నది ఏ నదికి ఉపనది?**

ఎ) దిండి నది బి) తుంగభద్ర
సి) కృష్ణా డి) భీమా

**జవాబులు:** 1) సి 2) ఎ 3) డి

## అంతర్జాతీయ నదులు

ప్రపంచంలోని ప్రధాన నదులకు సంబంధించిన ప్రశ్నలను కూడా అప్పుడప్పుడు అడుగుతున్నారు. అయితే కేవలం ముఖ్యనదులను గురించి తెలుసుకుంటే సరిపోతుంది. గ్రూప్-1 పరీక్షలో ప్రపంచ నదులకు సంబంధించిన ప్రశ్నలు అంత ఎక్కువగా అడగడం లేదు. గైడ్‌లలో పట్టికల రూపంలో పొందుపరచిన ప్రపంచ నదులు, దేశాలు, ఆనకట్టలు, జలపాతాలు, వాటి ఒడ్డున ఉన్న ముఖ్య నగరాల సమాచారాన్ని అధ్యయనం చేస్తే చాలు.

**కింది ప్రశ్నలను గమనించండి.**

**1.యూఎస్‌ఏ రాజధాని వాషింగ్టన్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?**

ఎ) హడ్సన్ బి) మిస్సోరి
సి) మిస్సిసిపి డి) పోటోమాక్

- పై ప్రశ్నలో సూచించిన హడ్సన్ నది ఒడ్డున యూఎస్‌ఏలో అతి

SAKSHI

పెద్ద నగరమైన న్యూయార్క్ ఉంది.

**2.ఆసియా-ఐరోపా ఖండాలను వేరు చేస్తూ ప్రవహిస్తున్న నది ?**

ఎ) వోల్గా బి) ఆబ్

సి) ఈన్సి డి) యూరల్

ఈ నదులన్నీ రష్యాలో ప్రవహిస్తున్నాయి. రష్యాలోని యూరల్ పర్వతాలను ఆసియా-ఐరోపాల సరిహద్దుగా భావిస్తున్నారు. యూరల్ పర్వతాలలో ప్రవహించే యూరల్ నదిని ఈ రెండుఖండాల సరిహద్దుగా పరిగణించవచ్చు.

**జవాబులు:** 1)డి 2) డి

అంతర్జాతీయంగా వార్తల్లో ఉన్న అఫ్ఘానిస్థాన్, ఇరాక్, ఇరాన్ వంటి దేశాలలోని నదీ వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

**దీనికి సంబంధించి నమూనా ప్రశ్నలు...**

**1.అఫ్ఘానిస్థాన్-మధ్య ఆసియా రిపబ్లిక్‌లకు సరిహద్దుగా ప్రవహిస్తున్న నది?**

ఎ) ఆముదార్యా బి) సిర్‌దార్యా

సి) హరిరుద్ డి) కాబూల్ నది

**2.బాగ్దాద్ నగరం..**

ఎ) యూఫ్రటిస్ నది ఒడ్డున ఉంది

బి) టైగ్రిస్ నది ఒడ్డున ఉంది

సి) యూఫ్రటిస్-టైగ్రిస్ నదీలోయల మధ్యలో ఉంది

డి) పైవేవీ కాదు

**3.కింద సూచించిన ఏ నగరం యూఫ్రటిస్-టైగ్రిస్ నదుల సంగమ ప్రాంతానికి అతి సమీపంలో ఉంది?**

ఎ) నజఫ్ బి) బస్రా

సి) కువైట్ సిటీ డి) బాబిలాన్

**జవాబులు:** 1) ఎ 2) సి 3) బి

SAKSHI

# నదులు

**నదీ వ్యవస్థలకు సంబంధించి వివిధ కోణాల నుంచి ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. నదుల మాతృక స్థానాలు, సంగమ ప్రాంతాలకు సంబంధించినవే కాకుండా ఇటీవల కాలంలో విశ్లేషణాత్మకంగా కూడా ప్రశ్నలు అడుగుతున్నారు. నదుల సాపేక్ష ఉనికి, ఉపనదులు, సమకాలీనంగా వార్తలలో ఉన్న నదులు, నదుల ఆర్థిక ప్రయోజనాలు, వినియోగ సమస్యలకు సంబంధించి ఇటీవల అధికంగా ప్రశ్నలు అడుగుతున్నారు.**

**వ్య**వసాయ ప్రధానమైన భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఉపరితల నదీ వ్యవస్థలే కీలకం. దేశంలోని నదీ వ్యవస్థను ప్రధానంగా రెండు రకాలు గా విభజిస్తారు. అవి 1) హిమాలయాల నదీ వ్యవస్థలు 2) ద్వీపకల్ప నదీ వ్యవస్థలు. హిమాలయ పర్వత వ్యవస్థలోని హిమానీ నదాలు, హిమనీ నదీ సరస్సులు, హిమ శిఖరాలలో ఆవిర్భవించే నదులు హిమాలయ నదీ వ్యవస్థకు చెందుతాయి. ద్వీపకల్ప భారత దేశంలోని ఎత్తైన పీఠభూములు, కొండల శిఖరాలలో ఆవిర్భవించే నదులు ద్వీపకల్ప నదీవ్యవస్థలో భాగం.

హిమాలయ నదులు జీవనదులు. వీటిలో నీటి పరిమాణం అధికంగా ఉంటుంది. వికోషీకరణ చక్రం యవ్వనదశలో ఉంటుంది. గోదావరి, కృష్ణా, కావేరి, పెన్నా వంటి ద్వీపకల్ప నదులు వికోషీకరణ చక్ర వార్ధక్యదశలో ఉన్నాయి. హిమాలయ నదీ మార్గాలు సూటిగా, రేఖీయంగా ఉంటాయి. ద్వీపకల్ప నదులు వంకరలు తిరిగి వక్రమార్గాలలో ప్రయాణిస్తుంటాయి. యవ్వన దశలో ఉండి అమితశక్తిని కలిగి ఉండడం వల్ల హిమాలయ నదులు తరుచుగా లోయలను, ప్రవాహ మార్గాలను మార్చుకుంటాయి. అందువల్ల హిమాలయనదీ వ్యవస్థల లో వరద తీవ్రత సాపేక్షంగా అధికంగా ఉంటుంది. హిమాలయ నదీ లోయల వాలులను పరిశీలిస్తే.. అవి కొన్ని సందర్భాలలో స్థానిక నైసర్గిక వాలులకు వ్యతిరేకంగా కనపడతాయి.

హిమాలయ నైసర్గిక స్వరూపానికి చెందిన భూస్వరూపాలు ఆవిర్భవించకముందే ముందే హిమాలయ నదుల లోయలు ఏర్పడ్డాయి. హిమాలయ పర్వతోద్భవనం తరువాత కూడా ఈ ప్రాంత నదులు తమ ప్రాచీన లోయలలోనే ప్రవహిస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ప్రాచీన నదీ లోయలు సమకాలీన నైసర్గిక స్వరూప వాలుకు వ్యతిరేకంగా ఉండొచ్చు.

ఉదాహరణకు పశ్చిమ హిమాలయ ప్రాంతంలో హిమాలయాలు ఉత్తర దిశ నుంచి దక్షిణ దిశకు వాలి ఉంటాయి. సట్లెజ్, సింధు నదీ లోయలు తూర్పు నుంచి పశ్చిమానికి వాలి ఉంటాయి.దీనికి భిన్నంగా ద్వీపకల్ప నదులన్నీ నైసర్గిక స్వరూప వాలు కనుగుణంగానే ప్రవహిస్తాయి.

పశ్చిమకనుమలలో ఆవిర్భవించి తీరమైదానం గుండా అరేబియా సముద్రంలోకి ప్రవహించే నదులు అమిత వేగంతో ప్రవహిస్తున్నాయి. ఇవి జలవిద్యుత్ శక్తి ఉత్పత్తికి చాలా అనుకూలం. అయితే ఈ తీరప్రాంత నదులను సేద్యపు నీటి అవసరాలకు వినియోగించడం కష్టం. గంగా-బ్రహ్మపుత్ర సంయుక్త డెల్టా చాపాకృతిలో ఉండి పక్షి పాదాన్ని పోలి ఉంటే.. కావేరి డెల్టా చతుర్భుజాకారంలో ఉంటుంది. కృష్ణా డెల్టాను 'డిజిటేట్' డెల్టాగా వ్యవహరిస్తారు.

ఆరావళి పర్వతాలకు పశ్చిమంగా ఉన్న పశ్చిమ రాజస్థాన్‌లోని థార్ ఎడారి ప్రాంతంలో ప్రత్యేక తరగతికి చెందిన 'ఖండాంతర్గత నదీ వ్యవస్థ' ఏర్పడి ఉంది. ఈ వ్యవస్థకు చెందిన నదులు సముద్రాన్ని చేరకముందే ఖండభాగం మీదనే అంతరిస్తాయి. ఎడారి నదులు ఖండాంతర సరస్సుల్లోకి ప్రవహిస్తాయి లేదా ఎడారి ఇసుక దిబ్బలలో అంతర్ధానమవుతాయి. కొన్ని సందర్భాలలో ఎడారి నదులు రాన్‌ఆఫ్ కచ్‌లోని చిత్తడి నేలలోకి ప్రవహిస్తాయి.

### నమూనా ప్రశ్నలు

1. కింది వాటిలో గంగానదీ వ్యవస్థకు చెందని నదులను గుర్తించండి.
   a) మందాకిని b) బ్రాహ్మణి c) లోహితి
   ఎ) 1, 2 బి) 2, 3 సి) 3 డి) పైవేవీ కావు
2. జతపరచండి
   a) భీమా 1) గోదావరి
   b) భవాని 2) కృష్ణా
   c) శబరి 3) కావేరి
   d) తేల్ 4)మహానది

| | a | b | c | d |
|---|---|---|---|---|
| ఎ) | 2 | 3 | 1 | 4 |
| బి) | 3 | 2 | 1 | 4 |
| సి) | 4 | 3 | 1 | 2 |
| డి) | 2 | 1 | 4 | 3 |

3. సుబర్ణరేఖ నది ఏ నదీవ్యవస్థలో భాగం?
   ఎ) గంగ బి) బ్రహ్మపుత్ర
   సి) సింధు డి) పైవేవీ కావు
4. నైరుతి, ఈశాన్య రుతుపవనాల కాలాలు రెండింటి నుంచి వర్షపాతాన్ని పొందుతున్న నదీ హరివాణం?
   ఎ) దామోదర్ బి) బ్రహ్మపుత్ర
   సి) మహానది డి) కావేరి
5. ద్వీపకల్ప నదులలో అత్యధిక విస్తీర్ణం కలిగిన నదీ హరివాణమేది?
   ఎ) కావేరి బి) గోదావరి సి) మహానది డి) నర్మద
6. గంగా-సోన్ నదుల సంగమ ప్రాంతాన్ని గుర్తించండి?
   ఎ) కాన్పూర్ బి) పాట్నా సి) హాజీపూర్ డి) నరోరా
7. గంగానది ఏ ప్రాంతానికి దిగువన పాయలుగా చీలటం ప్రారంభమవుతుంది?
   ఎ) వారణాసి బి) దర్భాంగా సి) ఫరక్కా డి) హాల్దియా

SAKSHI

8. వజ్రాల తవ్వకానికి ప్రసిద్ధి చెందిన 'పెన్నా' ఏ నది ఒడ్డున ఉంది?

ఎ) చంబల్ బి) బేత్వ సి) కోన్ డి) సోన్

9. బ్రహ్మపుత్ర నది దిగువ సూచించిన ఏ ప్రాంతం నుంచి నౌకాయానానికి అనుకూలంగా ఉంది?

ఎ) ధుబ్రి బి) సమాడియా

సి) సాదిగా డి) దిబ్రూగఢ్

10. కింది నదులలో భారతదేశంలో లేని దానిని గుర్తించండి?

ఎ) వెయిన్ గంగ బి) పేన్ గంగ

సి) కిషన్ గంగ డి) మహావేలి గంగ

11. కింది వాటిలో తీరప్రాంత నదులను గుర్తించండి?

1) నోయల్ 2) పంబన్ 3) మండోలి 4) కాబిని

ఎ) 1, 2 బి) 2, 3 సి) 3, 4 డి) కాబిని

12. బాగ్లీహార్ ఆనకట్టను ఏ నది మీద నిర్మిస్తున్నారు?

ఎ) సింధు బి) జీలం సి) చీనాబ్ డి) బియాస్

13. ముంబయి పారిశ్రామిక మండలం వల్ల విస్తారంగా కలుషితమైన నది ఏది?

ఎ) కోపాలి బి) భవాని సి) వార్ధా డి) ఉలాస్

14. భారతదేశంలో ఏ నది దిశను మరలించే పథకాన్ని అమలుచేస్తున్నారు?

ఎ) సింధు బి) నర్మద సి) పంబన్ డి) పెరియార్

15. కృష్ణా – పెన్నా నదులను అనుసంధానిస్తున్న కాలువ?

ఎ) కర్నూలు – కడప కాలువ బి) సరస్వతి కాలువ

సి) తెలుగు గంగ కాలువ డి) శాస్త్రి కాలువ

16. జతపరచండి

a) ఉడాయి 1) రిహండ్

b) పంత్‌సాగర్ 2) నర్మద

c) గోవింద్‌సాగర్ 3) సట్లెజ్

d) క్రిష్ణరాజసాగర్ 4) కావేరి

| | a | b | c | d |
|---|---|---|---|---|
| ఎ) | 2 | 1 | 4 | 3 |
| బి) | 1 | 2 | 4 | 3 |
| సి) | 1 | 2 | 3 | 4 |
| డి) | 2 | 1 | 3 | 4 |

17. ఏ నది ఆంధ్రప్రదేశ్‌లో ఆవిర్భవించి ఒరిస్సాకు ప్రవహిస్తోంది?

ఎ) మాచ్‌ఖండ్ బి) మంజీరా

సి) శబరీ డి) నాగవళి

18. గోదావరి నదికి ఉపనది కానిది?

ఎ) సీలేరు బి) శబరీ

సి) మంజీరా డి) మూసీ

19. జల వనరుల్లో లోతున్న నదీ హరివాణాన్ని గుర్తించండి?

ఎ) మహానది బి) కృష్ణా

సి) గంగా డి) నర్మద

20. అంతర్జాతీయ నది కానిది?

1) గంగా 2) సంకోష్ 3) కోశీ 4) తీస్తా

ఎ) 2 మాత్రమే బి) 2, 3 సి) 3, 4 డి) పైవేవీ కావు

21. ప్రాచీనకాల సరస్వతి నదికి వారసురాలిగా ఏనదిని భావిస్తారు?

ఎ) సంబల్ బి) గద్దర్ సి) కాగ్రా డి) గండక్

22. హిమలయా నదుల లక్షణం కానిది?

ఎ) ఇవి యవ్వన దశలో ఉంటాయి

బి) వీటి ప్రవాహ మార్గాలు సూటిగా ఉంటాయి

సి) ఇవి తమ లోయలను తరచుగా మారుస్తుంటాయి

డి) వీటిలో జలరాశి పరిమాణం తక్కువ

23. చైనా ఇటీవల ఏ నదిపై నిర్మిస్తున్న ఆనకట్టలు మనకు ఆందోళన కలిగిస్తున్నాయి?

ఎ) సట్లెజ్ బి) బ్రహ్మపుత్ర సి) సింధు డి) లోహిత్

24. గంగా–సింధు నది హరివాణాలను వేరు పరిచే భూస్వరూపం ఏది?

ఎ) ఆరావళి బి) వింధ్య

సి) సత్పూర డి) శివాలిక్ కొండలు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | ఎ | 3 | డి |
| 4 | డి | 5 | బి | 6 | బి |
| 7 | సి | 8 | సి | 9 | సి |
| 10 | డి | 11 | బి | 12 | సి |
| 13 | డి | 14 | డి | 15 | సి |
| 16 | డి | 17 | ఎ | 18 | డి |
| 19 | బి | 20 | డి | 21 | బి |
| 22 | డి | 23 | బి | 24 | ఎ |

SAKSHI

# ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ప్రాథమిక భౌగోళిక అంశాలపై పోటీ పరీక్షల్లో తప్పనిసరిగా ప్రశ్నలు అడుగుతారు. ఇవి భౌతిక లేదా మానవీయ భౌగోళిక అంశాలకు సంబంధించి ఉండొచ్చు. భౌగోళిక ఉనికి, నైసర్గిక స్వరూపం, నదీ వ్యవస్థలు, శీతోష్ణస్థితి, సహజ ఉద్భిజ్జ సంపద, పర్యావరణం తదితర భౌతిక అంశాలపై తరచుగా ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఇటీవల ఏపీపీఎస్సీ పరీక్షల సిలబస్‌లో కూడా ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అనేక అంశాలను చేర్చారు. దీంతో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక అంశాల అధ్యయనం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో విద్యార్థుల ప్రిపరేషన్ శైలిలోనూ మార్పు రావాల్సిన అవసరం ఎంతో ఉంది. ఉదాహరణకు ఉనికి, నదీ వ్యవస్థలు, అడవుల వంటి అంశాలను అధ్యయనం చేసేటప్పుడు కేవలం సంప్రదాయక గణాంకాలు, ప్రాథమిక సమాచారానికే పరిమితం కాకుండా అట్లాస్ ఆధారిత విశ్లేషణ మీద కూడా దృష్టిని కేంద్రీకరించటం మంచిది. యూపీఎస్సీ పరీక్ష పత్రం పోకడలను.. ఏపీపీఎస్సీ ఎగ్జామినర్ చాలా సన్నిహితంగా పరిశీలిస్తూ తదనుగుణంగా మార్పులు చేస్తున్నట్లుగా ఇటీవల ఏపీపీఎస్సీ పరీక్ష పత్రాల విశ్లేషణ ద్వారా తెలుస్తోంది. అందువల్ల ముందునుంచే ఆ కోణంలో ప్రిపరేషన్ సాగిస్తే.. రాష్ట్ర భౌగోళిక అంశాల నుంచి అట్లాస్, మ్యాప్ ఆధారిత ప్రశ్నలు ఎదురైనప్పటికీ అభ్యర్థులు సులువుగా రాణించడానికి మార్గం ఏర్పడుతుంది.

## నమూనా ప్రశ్నలు

1. ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్లని అక్షాంశ రేఖలు?
   1) 10 డిగ్రీల ఉత్తర రేఖ   2) కర్కాటక రేఖ
   3) మకర రేఖ   4) భూమధ్య రేఖ
   ఎ) 1,2,4   బి) 1,3,4   సి) 2,3,4   డి) పైవన్నీ
2. భారతదేశ ప్రామాణిక సమయాన్ని లెక్కించటానికి ఉద్దేశించిన 82 1/2 తూర్పు రేఖాంశం... ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రదేశం మీదుగా వెళుతుంది?
   ఎ) మచిలీపట్నం   బి) కాకినాడ
   సి) రాజమండ్రి   డి) విశాఖపట్నం
3. ఆంధ్రప్రదేశ్‌కు ఎన్ని రాష్ట్రాలతో ఉమ్మడి సరిహద్దు ఉంది?
   ఎ) 5   బి) 6   సి)7   డి) 8
4. ఆంధ్రప్రదేశ్‌తో ఉమ్మడి సరిహద్దు లేని రాష్ట్రాలు?
   1) మధ్య ప్రదేశ్   2) ఒరిస్సా
   3) ఛత్తీస్‌గఢ్   4) జార్ఖండ్
   ఎ) 1,4   బి) 4 మాత్రమే
   సి) 3,4   డి) పైవేవీ కాదు
5. ఆంధ్రప్రదేశ్-మహారాష్ట్ర సరిహద్దుగా ఏ నదులు ప్రవహిస్తున్నాయి?
   1) ప్రాణహిత   2) గోదావరి
   3) పెన్ గంగ   4)వైన్ గంగ
   ఎ) 2 మాత్రమే   బి) 1,2
   సి) 1,2,3   డి) పైవేవీ కాదు
6. వంశధార నది వేటికి సరిహద్దుగా ప్రవహిస్తోంది?
   ఎ) ఒరిస్సా- విశాఖపట్నం   బి) ఒరిస్సా- విజయనగరం
   సి) ఒరిస్సా- శ్రీకాకుళం   డి) ఒరిస్సా- తూర్పు గోదావరి
7. ఒరిస్సా-ఛత్తీస్‌గఢ్‌లకు సరిహద్దుగా ప్రవహిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవహించే నది ?
   ఎ) మాచ్‌ఖండ్   బి) బాహుదా
   సి) వైన్‌గంగ   డి) శబరి
8. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలకు కర్ణాటక రాష్ట్రంతో ఉమ్మడి సరిహద్దు ఉంది?
   1) రంగారెడ్డి   2) చిత్తూరు   3) మహబూబ్‌నగర్
   ఎ) 3 మాత్రమే   బి) 2,3   సి) 1,3   డి) పైవన్నీ
9. మన రాష్ట్రంలోని ఏప్రాంతం ఛత్తీస్‌గఢ్, ఒరిస్సాలకు చాలా దగ్గరగా ఉంది?
   ఎ) మహదేవ్ పూర్   బి) చింతూరు
   సి) ఇచ్ఛాపురం   డి) తడ
10. ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం?
    ఎ) కాణిపాకం   బి) ఒంటిమిట్ట
    సి) లేపాక్షి   డి) శ్రీకాళహస్తి
11. ప్రసిద్ధ కుంతల జలపాతాలు ఏ జిల్లాలో ఉన్నాయి?
    ఎ) ఆదిలాబాద్   బి) కరీంనగర్
    సి) నిజామాబాద్   డి) వరంగల్
12. గోదావరి నది ఒడ్డున లేని పుణ్యక్షేత్రం?
    1) బాసర   2) కాళేశ్వరం
    3) భద్రాచలం   4) ర్యాలి
    ఎ) 2 మాత్రమే   బి) 1,2
    సి) 2,4   డి) పైవేవీ కాదు
13. పెన్నా నది ఒడ్డున ఉన్న పట్టణం?
    1) నెల్లూరు   2) ఉదయగిరి
    3) గండికోట   4) తాడిపత్రి
    ఎ) 1 మాత్రమే   బి) 1,3   సి) 1,3,4   డి) పైవన్నీ
14. ఫేల్ప్ దీవి అగ్రం ఎక్కడ ఉంది?
    ఎ) కృష్ణా నది ముఖ ద్వారం
    బి) గోదావరి నది ముఖ ద్వారం
    సి) పెన్నా నది ముఖ ద్వారం
    డి) వంశధార నది ముఖ ద్వారం

SAKSHI

15. బాహుదా నది రాష్ట్రంలోని ఏ జిల్లాలో ప్రవహిస్తుంది?
ఎ) విజయనగరం బి) శ్రీకాకుళం
సి) విశాఖపట్నం డి) తూర్పు గోదావరి

16. ఆంధ్రప్రదేశ్ తీర రేఖ పొడవు సుమారుగా?
ఎ) 800 కి.మీ. బి) 900 కి.మీ.
సి) 950 కి.మీ. డి) 975 కి.మీ.

17. ఆంధ్రప్రదేశ్‌లో విస్తీర్ణం దృష్ట్యా అతి పెద్ద జిల్లా?
ఎ) మహబూబ్‌నగర్ బి) కర్నూలు
సి) అనంతపురం డి) ఆదిలాబాద్

18. హైదరాబాద్ జిల్లాను మినహాయిస్తే ఆంధ్రప్రదేశ్‌లో అతి చిన్న జిల్లా ?
ఎ) శ్రీకాకుళం బి) విజయనగరం
సి) రంగారెడ్డి డి) పశ్చిమ గోదావరి

19. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతంలో గోండ్వానా యుగానికి చెందిన అవక్షేప శిలలు విస్తరించి ఉన్నాయి?
ఎ) కృష్ణా జిల్లా
బి) గోదావరి నది పరివాహక ప్రాంతం
సి) పెన్నా నది పరివాహక ప్రాంతం
డి) మహబూబ్‌నగర్

20. ఆంధ్రప్రదేశ్‌లో కోండలైట్, ఛార్నోకైట్ శిలలు విస్తరించి ఉన్న ప్రాంతం?
ఎ) తూర్పు కనుమలు బి) కడప-కర్నూలు ప్రాంతం
సి) పశ్చిమ కనుమలు డి) గోదావరి డెల్టా

21. ఆంధ్రప్రదేశ్‌లో దక్కన్ నాపలు ఏ ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి?
ఎ) రాయలసీమ బి) ఉత్తర కోస్తా ఆంధ్ర
సి) పశ్చిమ తెలంగాణ డి) దక్షిణ కోస్తా

22. ఆంధ్రప్రదేశ్‌లో అనంతగిరి కొండలు ఏ జిల్లాలో విస్తరించాయి?
ఎ) గుంటూరు బి) కడప
సి) మెదక్ డి) రంగారెడ్డి

23. రాష్ట్రంలో ఏ కొండల మీదుగా గోదావరి ప్రవహిస్తోంది?
ఎ) రాఖీ కొండలు బి) పాపి కొండలు
సి) వెలి కొండలు డి) ఎర్రమలై కొండలు

24. నల్లమలై కొండలు ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలలో విస్తరించి ఉన్నాయి?
ఎ) కర్నూలు, కడప బి) కర్నూలు, చిత్తూరు
సి) కర్నూలు, మహబూబ్‌నగర్
డి) కర్నూలు, అనంతపురం

25. సంగమేశ్వర పుణ్యక్షేత్రం ఏ నదుల సంగమం వద్ద ఉంది?
ఎ) కృష్ణా-తుంగభద్ర బి) కృష్ణా-భీమా
సి) భీమా-తుంగభద్ర డి) కృష్ణా-మూసీ

26. గోదావరిలో శబరి నది కలిసే ప్రాంతం?
ఎ) భద్రాచలం బి) కూనవరం
సి) పోలవరం డి) రాజమండ్రి

27. నిజాం సాగర్ ప్రాజెక్టును ఏ నదిపై నిర్మించారు?
ఎ) గోదావరి బి) మంజీర
సి) సీలేరు డి) మానేరు

28. డుడుమా జలపాతం ఏ నదిపై ఏర్పడింది?
ఎ) గోదావరి బి) సీలేరు సి) శబరి డి) మాచ్‌ఖండ్

29. నాగావళి నదికి మరో పేరు?
ఎ) బాహుదా బి) మీనాంబరం
సి) లాంగుళ్య డి) దిండి

30. రాష్ట్రంలో కృష్ణానది ప్రవేశించే ప్రాంతం?
ఎ) మక్తల్ బి) గద్వాల్
సి) హిందూపురం డి) జడ్చర్ల

31. గోదావరి- ప్రాణహిత సంగమం వద్ద ఉన్న ప్రసిద్ధ పుణ్య క్షేత్రం?
ఎ) వేములవాడ బి) కాళేశ్వరం
సి) ధర్మపురి డి) భద్రాచలం

32. ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు కనుమలు విస్తరించి ఉన్న జిల్లా?
1)మహబూబ్‌నగర్ 2) చిత్తూరు 3) విశాఖపట్నం
ఎ) 1 బి)1,2 సి) 2,3 డి) పైవేవీ కావు

33. తుంగభద్ర నది జన్మస్థానం?
ఎ) తూర్పు కనుమలు బి) వింధ్య పర్వతాలు
సి) వరాహ పర్వతాలు డి) నల్లమల్ల కొండలు

34. కొల్లేరు సరస్సు ఎక్కడ ఉంది?
ఎ) కృష్ణా డెల్టా బి) గోదావరి డెల్టా
సి) కృష్ణా-గోదావరి డెల్టాల మధ్య
డి) పైవేవీ కావు

35. సీలేరు నది దేనికి ఉప నది?
ఎ) గోదావరి బి) శబరి
సి) మాచ్‌ఖండ్ డి) ప్రాణహిత

36. ప్రసిద్ధ పర్యాటక కేంద్రం హార్స్లీ కొండలు ఏజిల్లాలో ఉన్నాయి?
ఎ)అనంతపురం బి) చిత్తూరు
సి) కడప డి) కర్నూలు

37. బైసన్‌గార్జ్ ఆంధ్రప్రదేశ్‌లో ఏ నది పై ఏర్పడింది?
ఎ) గోదావరి బి) కృష్ణా
సి) పెన్నా డి) వంశధార

**సమాధానాలు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | డి | 2 | బి | 3 | ఎ | 4 | ఎ |
| 5 | సి | 6 | సి | 7 | డి | 8 | డి |
| 9 | బి | 10 | డి | 11 | ఎ | 12 | డి |
| 13 | సి | 14 | ఎ | 15 | బి | 16 | డి |
| 17 | సి | 18 | ఎ | 19 | బి | 20 | ఎ |
| 21 | సి | 22 | డి | 23 | బి | 24 | సి |
| 25 | ఎ | 26 | బి | 27 | బి | 28 | డి |
| 29 | సి | 30 | ఎ | 31 | బి | 32 | డి |
| 33 | సి | 34 | సి | 35 | ఎ | 36 | బి |
| 37 | ఎ | | | | | | |

SAKSHI